


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 178 | బుధవారం 17 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## మోదీకి ఆ రెండు అంశాలు
# అసలే గిట్టవు

- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య
- ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, డిసెంబర్ 16

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరు మార్పుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం

- మిగతా 2లో..

## ప్రజలు నన్ను ఐదేళ్లకు ఎన్నుకున్నారు...
# పూర్తి టర్మ్ నేనే సీఎం

- ఐదేళ్ల పాటు తానే సీఎంగా కొనసాగుతానని అసెంబ్లీలో స్పష్టం చేసిన సిద్ధరామయ్య
- డీకే శివకుమార్‌తో అధికార మార్పిడి ఉందన్న ఊహాగానాలకు తెరదించే ప్రయత్నం
- ప్రతిపక్ష నేత అశోక్‌తో వాగ్వాదం సందర్భంగా కీలక వ్యాఖ్యలు
- తనకు 140 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు ఉందని వెల్లడి
- బీజేపీ ఎప్పుడూ సొంతంగా అధికారంలోకి రాలేదని విమర్శ

బెంగళూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 16



కర్ణాటక రాజకీయాల్లో ముఖ్య మంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీ వేదికగా ముగింపు పలికారు. ప్రజలు తనను ఐదేళ్ల కాలానికి ఎన్నుకున్నారని, పూర్తికాలం తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని మంగళవారం నాడు శాసనసభలో ఆయన తెగేసి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి,

- మిగతా 2లో..

## రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన..
# కేంద్రమంత్రులతో వరుస భేటీ

- కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌లను కలిసిన సీఎం
- విజన్ డాక్యుమెంట్‌ను అందజేసిన ముఖ్యమంత్రి
- యంగ్ ఇండియా స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని విజ్ఞప్తి



హైదరాబాద్- సూర్య వాస్తవం, డిసెంబర్ 16

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిశారు. రెండు రోజుల క్రితం మెస్సీతో మ్యాచ్ అనంతరం ఆయన హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రెండు రోజులుగా ఆయన ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం ఆయన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌లతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ రెడ్డి కోరారు. అనంతరం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశమయ్యారు.

## రాజకీయ రౌడీలు
# తయారయ్యారు... జాగ్రత్త!

- కొత్తగా ఎంపికైన 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు అందజేత
- కేసులు అధిగమించి యువతకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపిన సీఎం చంద్రబాబు
- వివేకా హత్య కేసులో జరిగిన కుట్ర వల్లే 2019లో ఓడిపోయానని వ్యాఖ్య
- రాజకీయ ముసుగులో నేరాలు చేసే రౌడీల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సూచన
- రాష్ట్రంలో రౌడీయిజం, గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరిక



అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 16

యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని, న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి నియామకాలు పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అదే సమయంలో,

- మిగతా 2లో..



## ఐబొమ్మ రవికి మరో 12 రోజుల పాటు
# పోలీసు కస్టడీ

- మూడు కేసుల్లో 4 రోజుల చొప్పున విచారణ చేయాలన్న కోర్టు
- ఈ నెల 18 నుంచి రవిని కస్టడీకి తీసుకోనున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- రవిని మరోసారి కస్టడీకి తీసుకుంటేనే నెట్ వర్క్ బయటపడుతుందన్న పోలీసులు

2లో

## 18 నెలలుగా ఏపీలో
# మ్యాజిక్ జరుగుతోంది...

- ఆ రహస్యం ఏంటని సీఎంలు అడుగుతున్నారు: మంత్రి నారా లోకేశ్
- భోగాపురం వద్ద జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు
- ప్రపంచ ఏవియేషన్ వర్క్‌ఫోర్స్‌లో 25% తెలుగువారే ఉండాలన్నదే లక్ష్యం
- విజన్ ఉన్న నేతలను విజన్ లేనివారు ఎగతాళి చేస్తారన్న లోకేష్
- ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్, జీపీఎస్‌గా పనిచేస్తున్నామని వ్యాఖ్య
- ఉచితంగా 136 ఎకరాలు అందించిన మాన్సాస్ ట్రస్ట్

అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 16



ఆంధ్రప్రదేశ్‌లో ఒక చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని, భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ సివిల్ ఏవియేషన్ రంగంలోని వర్క్ ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో జీఎంఆర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మంత్రి లోకేశ్ సమక్షంలో జరిగింది. భీమిలి మండలం అన్నవరం వద్ద 136.63 ఎకరాల్లో ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని అభివృద్ధి చేయనున్నారు. ఈ సందర్భంగా

- మిగతా 2లో..



## విజయవాడలో కూల్చివేతలపై
# సీబీఐ విచారణ జరిపించాలి

- రూ.150 కోట్ల భూమి కోసమే పేదల ఇళ్లను కూల్చారని జగన్‌ఆరోపణ
- సీఎం చంద్రబాబు, లోకేష్, స్థానిక ఎంపీ, కార్పొరేటర్‌పై తీవ్ర విమర్శలు
- న్యాయస్థానం ఆదేశాలను సైతం పక్కనపెట్టి కూల్చివేశారని ఆగ్రహం

అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 16

విజయవాడ నగరంలోని జోజి నగర్ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేశారంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కూల్చివేతలకు గురైన బాధితులను పరామర్శించి, వారికి సంఘీభావం తెలిపారు. సుప్రీంకోర్టులో

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## గాంధీ పేరును చెరిపేయడం
# మరో హత్యే

- ప్రధాని మోదీపై షర్మిల ఆగ్రహం - 'రామ్-జీ' పేరుతో పథకాన్ని ఆర్ఎస్ఎస్ స్కీమ్‌గా మారుస్తున్నారని షర్మిల ఫైర్
- ఈ కుట్రను దేశమంతా తిప్పికొట్టాలని పిలుపు
- మోదీ ఒక అభినవ గాడ్సే అని విమర్శ

2లో



## మోదీకి ఆ రెండు అంశాలు

# అసలే గిట్టవు

(మొదటిపేజీ తరువాయి)

కాదని అభిప్రాయపడ్డారు. ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

## ప్రజలు నన్ను ఐదేళ్లకు ఎన్నుకున్నారు...

# పూర్తి టర్మ్ నేనే సీఎం

(మొదటిపేజీ తరువాయి)

పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సీఎం రేసులో ఉన్న నేపథ్యంలో సిద్ధరామయ్య చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గతంలో సీఎం పదవి మార్పుపై అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని చెప్పిన సిద్ధరామయ్య, ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడటం గమనార్హం. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో డీసీసీ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాల పంపిణీలో వివక్ష జరుగుతోందన్న అంశంపై చర్చ జరిగింది. ముఖ్యంగా సిద్ధరామయ్య సన్నిహితుడు కేఎన్ రాజన్న ప్రాతినిధ్యం వహిస్తున్న మధుగిరి, డీకే శివకుమార్ మద్దతుదారుడైన హెచ్‌డీ రంగనాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కుణిగల్ నియోజకవర్గాల ప్రస్తావన వచ్చింది. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ప్రతిపక్ష నేత ఆర్. అశోక్, ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత కలహాల ఫలితమేమోనని వ్యాఖ్యానించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ.. అగ్నికి ఆజ్యం పోసే పనులు చేయవద్దని హితవు పలికారు. అయితే, పార్టీలో 'అగ్గి' ఉందని ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని అశోక్ ఎద్దేవా చేశారు. తాను కేవలం సామెత మాత్రమే చెప్పానని సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ, బీజేపీ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని వదల్లేదు. కాంగ్రెస్‌లో కొందరు నేతలు సీఎం అయ్యేందుకు ప్రత్యేక పూజలు, యాగాలు చేస్తున్నారని అశోక్ విమర్శించారు. దీనిపై సిద్ధరామయ్య తీవ్రంగా స్పందిస్తూ, తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని, 140 మంది ఎమ్మెల్యేలు తనతోనే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా తమ నేతలు రెచ్చిపోరని అన్నారు. ఈ క్రమంలో అశోక్ సూటిగా.. "మీరు నిజంగా పూర్తికాలం సీఎంగా ఉంటారా?" అని ప్రశ్నించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ, "వినండి.. ప్రజలు మమ్మల్ని ఐదేళ్లపాటు ఆశీర్వదించారు. పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిగా ఉంటాను" అని నిక్కచ్చిగా తేల్చిచెప్పారు. హోంమంత్రి పరమేశ్వర జోక్యం చేసుకుంటూ, ముఖ్యమంత్రే స్వయంగా చెప్పిన తర్వాత దీనిపై చర్చ అనవసరమన్నారు. దీంతో సిద్ధరామయ్య మరింత ఆత్మవిశ్వాసంతో మాట్లాడుతూ, "మా ప్రభుత్వం స్థిరంగా ఉంది. 2023లో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు, 2028లోనూ మేమే మళ్లీ అధికారంలోకి వస్తాం" అని అన్నారు. బీజేపీపై విమర్శలు ఎక్కుపెడుతూ, "మీరు రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. ఎప్పుడైనా సొంత మెజారిటీతో వచ్చారా? 'ఆపరేషన్ లోటస్' ద్వారా దొడ్డిదారిన అధికారంలోకి వచ్చారు తప్ప, ప్రజలు మిమ్మల్ని ఎన్నడూ పూర్తిస్థాయిలో ఆశీర్వదించలేదు" అని విమర్శించారు. అసూయ, అసహనంతోనే బీజేపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని, తమ పార్టీలో అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని సిద్ధరామయ్య పేర్కొన్నారు.

# ఐబొమ్మ రవికి మరో 12 రోజుల పాటు పోలీసు కస్టడీ

**- మూడు కేసుల్లో 4 రోజుల చొప్పున విచారణ చేయాలన్న కోర్టు**
**- ఈ నెల 18 నుంచి రవిని కస్టడీకి తీసుకోనున్న సైబర్ క్రైమ్ పోలీసులు**
**- రవిని మరోసారి కస్టడీకి తీసుకుంటేనే నెట్ వర్క్ బయటపడుతుందన్న పోలీసులు**

హైదరాబాద్- సూర్య వాస్తవం, డిసెంబర్ 16

పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు రవిని మరోసారి పోలీసు కస్టడీకి అప్పగిస్తూ నాంపల్లి డిస్ట్రిక్ట్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మరో మూడు కేసుల్లో నాలుగు రోజుల చొప్పున 12 రోజుల పాటు కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. ఎల్లుండి నుంచి సైబర్ క్రైమ్ పోలీసులు అతనిని కస్టడీకి తీసుకుని విచారించనున్నారు. మరో మూడు కేసుల్లో ఐబొమ్మ రవిని విచారించాలని సైబర్ క్రైమ్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఒక్కో కేసులో నాలుగు రోజుల చొప్పున విచారించాలని కోర్టు ఆదేశించింది. బుధవారం జరిగిన విచారణలో రవి తరఫు న్యాయవాది శ్రీనాథ్ కోర్టులో వాదనలు వినిపించారు. రవిని కస్టడీ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని కోర్టుకు తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు కస్టడీకి తీసుకున్నారని తెలిపారు. మరోవైపు, రవిని కస్టడీకి తీసుకుని విచారిస్తేనే పూర్తి నెట్ వర్క్ బయటపడుతుందని సైబర్ క్రైమ్ పోలీసుల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

# జనవరి 11, 12లో ఆసియా నీటి పక్షుల గణన

**- రాష్ట్రంలో విస్తృత ఏర్పాట్లు**

**అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** పెద్దయెత్తున నీటి పక్షుల గణన చేపట్టేందుకు అధికారులు నిర్ణయించారు. ఆసియా ఖండం స్థాయిలో ఈ గణన జరగనుంది. అంతర్జాతీయ వెట్ ల్యాండ్ సెన్సస్ ఆధ్వర్యాన నిర్వహించే ఈ సెన్సస్ను జనవరి 11, 12 తేదీల్లో రాష్ట్రంలో కూడా నిర్వహించనున్నారు. కాకినాడ అటవీ డివిజన్ పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతంలోని మడ అడవుల్లో ఈ సర్వే కీలకంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ గణనలో అటవీ సిబ్బందితోపాటు పక్షి ప్రేమికులను కూడా భాగస్వామ్యులను చేయాలని నిర్ణయించారు. గణనలో ఉత్సాహంగా పాల్గొనేందుకు ఆసక్తి గలవారు జనవరి ఐదో తేదీలోగా ముందుకు రావాలని అటవీ కాకినాడ డిఎఫ్ ఒ ఎన్ రామచంద్రరావు కోరారు.

## రాజకీయ రౌడీలు

# తయారయ్యారు... జాగ్రత్త!

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ ముసుగులో నేరాలు చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆయన గట్టిగా సూచించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో కొత్తగా ఎంపికైన 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. నాలుగేళ్లుగా కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న యువతకు న్యాయం చేశామన్నారు. "సంబంధిత నోటిఫికేషన్‌పై వేసిన కేసులను పరిష్కరించి, పారదర్శకంగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది. నా హయాంలో ఇప్పటివరకు 23 వేలకు పైగా పోలీసు ఉద్యోగాలు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం" అని చంద్రబాబు తెలిపారు.



ఈ సందర్భంగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఉదంతాన్ని గుర్తుచేసుకుంటూ చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. "రాజకీయ ముసుగులో నేరాలు చేసే రాజకీయ రౌడీలు తయారయ్యారు. వివేకా హత్య జరిగిన రోజు, ఆయన గుండెపోటుతో చనిపోయారని మొదట నేను కూడా నమ్మాను. కానీ మధ్యాహ్నానికి అది హత్య అని తెలిసింది. ఘటనా స్థలంలో రక్తపు మరకలు కడిగేశారు. ఈ విషయం స్థానిక సీఐకి తెలిసినా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదు. ఆ తర్వాత 'నారాసుర రక్తచరిత్ర' అంటూ నా చేతికి కత్తిపెట్టి దుష్ప్రచారం చేశారు. ఆ కుట్రను ప్రజలు నమ్మడం వల్లే 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యాను. ఆ రోజు నేను మరింత అప్రమత్తంగా ఉండి ఉంటే ఓడిపోయేవాడిని కాదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విధి నిర్వహణలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని చంద్రబాబు హితవు పలికారు. గతంలో ఒక పాస్టర్ ప్రమాదంలో మరణిస్తే, దాన్ని ప్రభుత్వ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందని, కానీ సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిజం బయటపడిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో రౌడీయిజం, ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఎంపికైన కానిస్టేబుళ్లకు ఈ నెల 22 నుంచి తొమ్మిది నెలల పాటు శిక్షణ ప్రారంభం కానుంది.

## 18 నెలలుగా ఏపీలో

# మ్యాజిక్ జరుగుతోంది...

(మొదటిపేజీ తరువాయి)

లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీలో 18 నెలలుగా ఏదో మ్యాజిక్ జరుగుతోందని, దాని రహస్యం ఏంటని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అడుగుతున్నారు. వారికి నేను చెప్పిన సమాధానం ఒక్కటే. మా దగ్గర మిస్సైల్స్, జీపీఎస్ ఉన్నాయి. అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతి రాజు వంటి అనుభవజ్ఞులైన పెద్దలు మాకు జీపీఎస్‌లా మార్గనిర్దేశం చేస్తుంటే, రామ్మోహన్ నాయుడు, అదితి గజపతిరాజు వంటి యువ నాయకులం మిస్సైల్స్‌లా దూసుకుపోతున్నాం. మేం చరిత్ర సృష్టిస్తున్నాం" అని అన్నారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు.

**ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ జీఎంఆర్ అధినేత**

జీఎంఆర్ సంస్థల అధినేతను 'ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ'గా అభివర్ణించిన లోకేశ్, ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. "శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు అవసరమా అని ఆనాడు కొందరు ఎగతాళి చేశారు. కానీ చంద్రబాబు గారి దూరదృష్టి వల్లే నేడు హైదరాబాద్‌కు రెండో విమానాశ్రయం అవసరం లేకుండా పోయింది. ఆ ఎయిర్‌పోర్ట్ తెలంగాణ జీడీపీలో 12 శాతం వాటాను అందిస్తోంది. విజన్ ఉన్న నాయకులను, విజన్ లేని వారు ఎప్పుడూ ఎగతాళి చేస్తారు" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

**మాన్సాస్ ట్రస్ట్ గొప్ప మనసు**

ఈ ప్రాజెక్టుకు మాన్సాస్ ట్రస్ట్ ఉచితంగా భూమిని అందించడాన్ని లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "ఏవియేషన్ ఎడ్యుసిటీ కోసం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాన్సాస్ భూముల మ్యాప్‌తో ముందుకు వచ్చారు. ప్రపంచ స్థాయి సంస్థ వస్తే ఉచితంగా భూమి ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం రూపాయి అయినా తీసుకోవాలని నేను సూచించినా, వారు అంగీకరించలేదు. తమ రక్తంలోనే ఏవియేషన్ ఉందని, సంస్థకు మాన్సాస్ పేరు పెడితే చాలని గొప్ప మనసు చాటుకున్నారు. పూసపాటి వంశీయులు వేలాది ఎకరాలను ప్రజల కోసం దానం చేసిన గొప్ప చరిత్ర వారిది" అని అశోక్ గజపతిరాజు, అదితిలకు కృతజ్ఞతలు తెలిపారు.

**క్లస్టర్ విధానంతో 20 లక్షల ఉద్యోగాలు**

కూటమి ప్రభుత్వం 'ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' విధానంతో పనిచేస్తుందని లోకేశ్ పునరుద్ఘాటించారు. "చైనా తరహాలో క్లస్టర్ ఆధారిత అభివృద్ధి నమూనాను ఏపీలో అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా క్లస్టర్లను అభివృద్ధి చేసి, విద్యను పరిశ్రమలతో అనుసంధానిస్తాం. తద్వారా రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం" అని వివరించారు. 99 పైసలకే భూములు ఇవ్వడం వల్లే విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు వచ్చాయని, రాబోయే 100 రోజుల్లో మరో రెండు పెద్ద ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని కేవలం 12 నెలల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పి. అశోక్ గజపతిరాజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఛైర్మన్ జీబీఎస్ రాజు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో కూల్చివేతలపై

# సీబీఐ విచారణ జరిపించాలి

(మొదటిపేజీ తరువాయి)

కేసు విచారణలో ఉండగా, డిసెంబర్ 31 వరకు బాధితులకు ఊరట లభించినప్పటికీ, భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను కూల్చివేయడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ... రూ.150 కోట్ల విలువైన 2.17 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకే ఈ కుట్ర జరిగిందని ఆరోపించారు. చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలోనే నకిలీ పత్రాలు సృష్టించి, 2016లో బ్యాక్ డేట్‌తో ఒక బోగస్ సొసైటీని రిజిస్టర్ చేసి, ఉద్దేశపూర్వకంగా న్యాయపరమైన వివాదాన్ని సృష్టించారని విమర్శించారు. ఈ కూల్చివేతల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్, స్థానిక ఎంపీ, జనసేన కార్పొరేటర్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు.

గత 25 ఏళ్లుగా చట్టబద్ధంగా నివసిస్తున్న 42 కుటుంబాలకు చెందిన ఇళ్లను కూల్చివేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు అన్ని అనుమతులు పొంది, బ్యాంకు రుణాలకు ఈఎంఐలు కూడా చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. అసలు ఆ భూమి వారిది కానప్పుడు ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలు వివాదాస్పద భూములను గుర్తించి, వాటిపై కేసులు సృష్టించి, కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయసహాయం అందిస్తామని జగన్ హామీ ఇచ్చారు. ఈ అక్రమ కూల్చివేతలకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ సమస్యను పరిష్కరించి, బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటన వెనుక ఉన్న వాస్తవాలు, పెద్దల పాత్ర బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే మార్గమని జగన్ స్పష్టం చేశారు.

## గాంధీ పేరును చెరిపేయడం

# మరో హత్యే

**- ప్రధాని మోదీపై షర్మిల ఆగ్రహం - 'రామ్-జీ' పేరుతో పథకాన్ని ఆర్ఎస్ఎస్ స్కీమ్‌గా మారుస్తున్నారని షర్మిల ఫైర్**
**- ఈ కుట్రను దేశమంతా తిప్పికొట్టాలని పిలుపు**
**- మోదీ ఒక అభినవ గాడ్సే అని విమర్శ**

అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 16

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, మోదీని 'అభినవ గాడ్సే' అని, 'నాథూరామ్ గాడ్సే వారసుడు' అని తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. అప్పట్లో మహాత్ముడిని గాడ్సే భౌతికంగా హత్య చేస్తే, ఇప్పుడు మోదీ ఆయన పేరును, ఆశయాలను, సిద్ధాంతాలను తుడిచిపెట్టి మరో హత్యకు పాల్పడుతున్నారని షర్మిల ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి 'రామ్-జీ' (రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) అని పేరు పెట్టి, దాన్ని ఆర్ఎస్ఎస్ స్కీమ్‌గా మార్చే కుట్ర జరుగుతోందని ఆమె దుయ్యబట్టారు. ఈ చర్య దేశ ద్రోహంతో సమానమని, ఎన్డీయే ప్రభుత్వం మహాత్ముడికి తీరని ద్రోహం చేస్తోందని పేర్కొన్నారు. ఉన్నట్టుండి ఉపాధి హామీ పథకం పేరు మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని షర్మిల ప్రశ్నించారు. పనిదినాలు 100 నుంచి 125కి పెంచినందుకు గాంధీజీ పేరు తొలగిస్తారా? అని నిలదీశారు. మహాత్ముడి పేరు చెరిపేస్తే ఖర్చు తప్ప మోదీకి ఏం లాభమని, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ప్రధానులంటే బీజేపీకి ఎందుకంత కోపమని ఆమె ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకానికి బాపూజీ పేరును మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను దేశమంతా ఏకమై తిప్పికొట్టాలని షర్మిల పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎంపీలందరూ పార్లమెంటులో ఈ బిల్లును వ్యతిరేకించాలని ఆమె కోరారు.

# సంపాదకీయం

## జెన్ జెడ్ యుద్ధ భేరీ..

- ఇప్పటికే 9 దేశాలు ఖతం




ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జెన్ జెడ్ ట్రెండ్ మార్మోగుతోంది. 1995 నుంచి 2012 మధ్య జన్మించిన పిల్లలనే జనరేషన్ జెడ్ అని పిలుస్తుంటారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన డిజిటల్ విప్లవం, అధునాతన స్మార్ట్ ఫోన్ లు, ఇంటర్నెట్, ఏఐ యుగంలో వీళ్లు జన్మించారు. ఈ తరంలో జన్మించినవారు అంతకుముందు తరాలవారి వ్యవహారశైలికి భిన్నంగా ఉంటున్నారు. తమపై ప్రభుత్వాలు ఆంక్షలు విధించడాన్ని జెన్ జెడ్ అసలు అంగీకరించడం లేదుబల్గేరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో పెరిగిన అవినీతి ఆరోపణలు, దేశవ్యాప్త నిరసనల కారణంగా ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వం రాజీనామా చేసింది. జెన్–జీ దెబ్బకు మరో ప్రభుత్వం కూలిపోయింది. బల్గేరియా ప్రభుత్వం 2026 ముసాయిదా బడ్జెట్‌ను రూపొందించింది. ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ఈ బడ్జెట్‌ని రూపొందించారని యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. దీంతో ప్రభుత్వం వెంటనే ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. యువత ఆందోళనలు విరమిచలేదు. ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం చేపట్టాలని నిర్ణయించింది. అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో ఓటింగ్‌కు రాకముందే.. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బల్గేరియా ప్రధాని ప్రకటించారు.ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో ఓటింగ్ జరగడానికి ముందే.. నిరసనకారుల గళాన్ని గౌరవిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. ముఖ్యంగా జనవరి 1న బల్గేరియా యూరోజోన్‌లో చేరేందుకు కేవలం 20 రోజులు మాత్రమే ఉన్న కీలక తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం దేశ రాజకీయాల్లో అనూహ్య మలుపుగా మారింది. బల్గేరియాలో జెన్ జెడ్ సాగించిన అవినీతి వ్యతిరేక ఆందోళనల ధాటికి ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం పతనమైంది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా పూర్తి కాకముందే.. తమ ప్రభుత్వం రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని గురువారం ప్రకటించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షం ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగడానికి కొద్దిసేపటి ముందే ఆయన ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు.బల్గేరియాలో అవినీతికి వ్యతిరేకంగా వేలాది మంది యువజనులు బుధవారం దేశవ్యాప్తంగా భారీ ఆందోళనలు నిర్వహించారు. ఈ నిరసనలకు ప్రధాన కారణం ప్రభుత్వం రూపొందించిన 2026 ముసాయిదా బడ్జెట్. ఈ బడ్జెట్ అవినీతిని కప్పిపుచ్చేందుకు రూపొందించిందని యువతరం తీవ్రంగా మండిపడింది. ఈ ముసాయిదాపై ఆగ్రహించిన నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం గత వారం ఈ ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు ఏ మాత్రం చల్లారలేదు. యువతరం అవినీతి, పాలన లోపాలపై నిరసన కొనసాగించడంతో.. జెలియాజ్‌కోవ్ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీవ్రమైందిప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షం ప్రవేశ పెట్టడం, దేశవ్యాప్త నిరసనలతో ప్రజాగ్రహం పెరగడంతో ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్.. అధికార పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశం అనంతరం ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం రాజీనామా చేయడమే సరైన నిర్ణయమని ప్రకటిస్తూ.. గురువారం తన రాజీనామాను సమర్పించారు. ఈ పరిణామం బల్గేరియా రాజకీయాల్లో అస్థిరతకు దారి తీసింది. పూర్తిస్థాయి ప్రజాదరణ ఉన్న ప్రభుత్వం ఏడాది కూడా పూర్తి చేయకుండానే కూలిపోవడంతో.. దేశంలో ఆకస్మిక ఎన్నికలు అనివార్యం కానున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.2020లో బొయికో బోరిస్సోవ్ ప్రభుత్వాన్ని అవినీతి వ్యతిరేక నిరసనలు కూల్చినప్పటి నుంచి దేశంలో ఏడు ఎన్నికలు జరిగాయి. ఈసారి రాజీనామా చేయకముందు కూడా జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఐదు అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొని గట్టెక్కింది. రాజీనామా తర్వాత కూడా మంత్రులు కొత్త మంత్రివర్గం ఎన్నికయ్యే వరకు తమ పాత్రలను కొనసాగిస్తారని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.జెన్ జెడ్ ఆందోళనలు బంగ్లాదేశ్ లోనూ చెలరేగాయి. అక్కడ కూడా ప్రభుత్వం కుప్పకూలింది. తాజాగా యువత చేతిలో నేపాల్ బలైంది. ఇప్పుడు పెరూ దేశం కూడా జెన్ జెడ్ ఆందోళనల ధాటికి అట్టుడుకిపోతుంది. ఈ సంవత్సరంలో మొత్తం 8 దేశాల్లో జెన్ జెడ్ ఆందోళనలు చేపట్టింది. ఇండోనేషియాలో మొదలుపెట్టి ఇప్పుడు పెరూ వరకు వచ్చింది. సెప్టెంబర్ 27 న పెరూ రాజధాని లిమాలో వేలాదిమంది యువత రోడ్లపైకి వచ్చి ఆ దేశ అధ్యక్షుడు దినా బోలువార్టే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య ఉద్రిక్తమైన పరిస్థితులు నెలకున్నాయి. పోలీసులు టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేశారు. అయితే పోలీసులపై నిరసనకారులు రాళ్లు రువ్వారు. పెన్షన్ సిస్టమ్ లో పలు మార్పులు చేసినందుకు ఈ ఆందోళనలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మొదట్లో ఇండోనేషియాలో ఆ తర్వాత నెథర్లాండ్స్ లో జెన్ జెడ్ ఆందోళనలు చేపట్టింది.

# పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం కాకూడదు

- కోటి సంతకాలు
విజయవంతానికి ధన్యవాదాలు
- వైసీపీ నాయకులు




**నెల్లూరు – సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మేరీగ మురళీధర్, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , వైసిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో చంద్రబాబు తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల కార్యక్రమాన్ని వైయస్సార్సీపీ శ్రేణులు ప్రజల సహకారంతో విజయవంతంగా చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉన్నత లక్ష్యంతో, ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉండేందుకు కష్టపడ్డారు.రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు లేని 17 జిల్లాలో 17 మెడికల్ కళాశాలలను జగన్మోహన్ రెడ్డి తీసుకొని రావడం జరిగింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే, జగన్మోహన్ రెడ్డి తీసుకుని వచ్చిన మెడికల్ కళాశాలలలో 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజా ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారు.పేద విద్యార్థులకు వైద్య విద్యతో పాటు, పేద కుటుంబాలకు వైద్యం దూరం కాకూడదని ఆలోచన చేసి, జగన్మోహన్ రెడ్డి నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని గవర్నర్ కి వినతి పత్రం అందిస్తాం. చంద్రబాబు ప్రజా ప్రయోజనాల కంటే, తన స్వార్థ ప్రయోజనాలే ముఖ్యమని మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నారు.చంద్రబాబు తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయంపై ప్రజల నుండి నిరసన జ్వాలలు మిన్నంటుతున్నాయి.కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేసింది.ఎన్ని అడ్డంకులు సృష్టించినా, బెదిరించినా ప్రజల స్వచ్ఛందంగా కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టాం.నెల్లూరు జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో, నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్వహించిన ర్యాలీలలో కనివిని ఎరుగని రీతిలో భారీ స్థాయిలో ప్రజలు పాల్గొని, విజయవంతం చేశారు.నెల్లూరు నగరం జన సందోహంతో నిండిపోయింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా, పోలీసుల అనేక రకాల అడ్డంకులు సూచిస్తున్నారు. పోలీసులు ప్రజల శాంతి భద్రతలను మరచి, కూటమి పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నారు. కూటమి ప్రభుత్వపు పాలన పట్ల ప్రజలు విసిగి వేసారి పోయారు.నెల్లూరు జిల్లాలో జరిగిన ర్యాలీ జగన్మోహన్ రెడ్డిపై ప్రజలకు ఉన్న ప్రేమాభిమానాలు చెక్కుచెదరలేదని నిరూపించింది. అధికారంలో ఉన్నా లేకున్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారానికి సంపూర్ణమైన అండదండలు అందిస్తుంది. నెల్లూరు జిల్లాలోని నియోజక వర్గాల ఇన్చార్జిల ఆధ్వర్యంలో 7 లక్షల సంతకాల పత్రాల సేకరణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి స్థానిక ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు పార్లమెంటు సభ్యులు ప్రజల సహకారంతో సాధ్యమైంది.కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నెల్లూరు జిల్లాలో విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వపు 18 నెలల ప్రజా వ్యతిరేక పాలనపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన నిరసనను తెలియజేస్తూనే ఉంది.తెలుగుదేశం పార్టీ అధికారం లేకపోతే ప్రజల మధ్య ఏనాడు నిలబడలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది.జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభించడంతోపాటు, విజయవంతం కావడం సంతోషంగా ఉంది.నెల్లూరు జిల్లాలో కోటి సంతకాల సేకరణలో పార్టీలకతీతంగా ప్రతి ఇంటి నుండి ఒకరు స్వచ్ఛందంగా వచ్చి, తమ వ్యతిరేకతను సంతకాల రూపంలో తెలియజేశారు. కూటమి ప్రభుత్వం పై ప్రజలు తమ ఆవేదన, ఆక్రోషాన్ని వెల్లగక్కుతున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్న నమ్మకం ప్రజల్లో ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట కోసం నిలబడే నాయకుడు.కూటమి ప్రభుత్వపు మోసాలను, జగన్మోహన్ రెడ్డి కి ప్రజా ప్రయోజనాలపై ఉన్న నిబద్ధతను ప్రజలు గమనించారు.చంద్రబాబు తమ ఆర్థిక స్వలాభం కోసం, జగన్మోహన్ రెడ్డి తీసుకొని వచ్చిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారు.చంద్రబాబు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతారు.కూటమి ప్రభుత్వపు ప్రజా వ్యతిరేక పాలన నుండి రాష్ట్ర ప్రజలను కాపాడే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ప్రజలందరూ భావిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారు.జగన్మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కళాశాలలను చంద్రబాబు పిపిపి పద్ధతిలో తన అనుయాయులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.మెడికల్ కళాశాలలు ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలని జగన్మోహన్ రెడ్డి ప్రజల నుండి కోటి సంతకాల సేకరణకు పిలుపునిచ్చారు.జగన్మోహన్ రెడ్డి పిలుపుకు రాష్ట్ర ప్రజలు స్పందించి స్వచ్ఛందంగా పాల్గొని, కోటికి మించి సంతకాలు పెట్టారు.చంద్రబాబు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, జగన్మోహన్ రెడ్డి కి ప్రజలు మద్దతు పలికారు.నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకాణి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన ప్రజాపక్షన నిలబడి, నిరంతరం పోరాటం చేస్తుంది. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ పిలుపునిస్తే, కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను నిరసన తెలియజేయడానికి అవకాశంగా ప్రజలు ఉపయోగించుకున్నారు. నెల్లూరులో జరిగిన ర్యాలీ కూటమి ప్రభుత్వపు పాలన వైఫల్యానికి, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం.మహిళలు సైతం పెద్ద ఎత్తున పాల్గొని, కూటమి ప్రభుత్వంపై తమ అసంతృప్తిని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం అధికారం ఉందనే అహంకారంతో ప్రవర్తిస్తుంది.కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను విస్మరించి, ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటుంది.ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు అన్న విషయాన్ని చంద్రబాబు మర్చిపోయారు. రాష్ట్ర గవర్నర్ ప్రజల అభీష్టం మేరకు, ప్రైవేటీకరణను అడ్డుకుంటారని ఆశిస్తున్నాం.

## అంగన్వాడీ వర్కర్లకు 5జీ ఫోన్‌ల పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న
మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి–సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొస్తున్నారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీని జోడించాలన్న లక్ష్యంతో పిల్లల జీవన ప్రమాణాలుమెరుగుపరిచేందుకే అన్ని విభాగాలను కంప్యూటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలకు 5జి మొబైల్ ఫోన్స్ అందజేశా మన్నారు.అన్నమయ్య జిల్లాలో 2270 మంది అంగన్వాడి కార్యకర్తలకు 5జి మొబైల్ ఫోన్స్ ను అందజేయడం జరుగుతుంది అని మంత్రి తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తాంమని పిల్లల భవిష్యత్తు మొదలయ్యేది అంగన్వాడి కేంద్రాల నుంచే అని, పిల్లలకు, తల్లులకు, గర్భవతులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే తమ లక్ష్యం అని మంత్రి తెలిపారు. ఈ సమా వేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బోనుమల ఖాదరవల్లి, మాజీ కౌన్సిలర్ రషీద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## పేద విద్యార్థులకు బట్టలు పంపిణీ

- రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరుయ్య
- 12 పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులకు
బట్టలు పంపిణీ చేయటం సంతోషంగా ఉంది
- రోటరీ సభ్యులు, చంద్రశేఖర్.

**నాయుడుపేట – సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** తిరుపతి జిల్లా నాయుడుపేట రోటరీ క్లబ్ అమ్మ ఫౌండేషన్ సమీస్టంగా నాయుడు పేటలోని ఎల్ఐసాగరం వెస్ట్ కాంప్లెక్స్ (12 పాఠశాలలు) పరిధిలోని అన్ని పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరుయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు స్కూల్ యూనిఫామ్ గా ప్రభుత్వం ఇచ్చిన బట్టలు రోజువారీగా వాడుకుంటూ కొంతకాలానికి చినిగిపోతున్నాయి దాని దృష్టిలో ఉంచుకొని ఈ బట్టలు ఇవ్వటం జరిగిందన్నారు. నాయుడుపేట ఎంఈఓ వారు సూచిస్తూ మిగతా విద్యాలయ అధికారులు అందరూ మాట్లాడుకుని ఎక్కడైతే పేద విద్యార్థులు ఉన్నారో వారిని గుర్తించి మా దృష్టికి తీసుకువస్తే వారందరికీ బట్టలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. మేము ఇచ్చే ఈ బట్టలు కేవలం రోజువారికి మాత్రమే ఇది స్కూల్ యూనిఫామ్ కాదని దీనిని గమనించాలని వారు తెలియజేశారు. నాయుడుపేట ఎంఈఓ మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు గతంలో ఇదేవిధంగా పేద విద్యార్థులకు బట్టలు ఇవ్వటం జరిగిందని వారు సూచన మేరకు మరికొన్ని పేద విద్యార్థులు ఉండే పాఠశాలను గుర్తించి వారందరికీ బట్టలు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం, క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య, కార్యదర్శి బట్ట సుబ్రహ్మణ్యం, అమ్మ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణవేణి, రోటరీ సభ్యులు,చంద్రశేఖర్, రామ్మోహన్,కె వి ప్రసాద్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు మరియు 12 పాఠశాలలకు సంబంధించి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని ఘనంగా చాటిన వైద్యుడు మౌలాలి

### - అయ్యప్ప స్వామి ఆలయంలో స్వాములకు అన్నదానం







**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడు మొలల వైద్యుడు మౌలాలి అన్నదానం చేసి మత సామరస్యాన్ని ఘనంగా చాటాడు. పత్తికొండ పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి ఆల యంలో స్వాములకు, భక్తులకు మంగళవారం నాడు అన్నదానం చేశాడు. ఈ ఆలయంలో ఏటా ఆయన ఈ సంప్రదాయం కొనసాగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములకు స్వయంగా వడ్డించిన మొలాలి.. అనంతరం అయన కూడా అక్కడే భిక్ష చేశాడు. అయ్యప్ప స్వాములు కూడా మత సమరస్యాన్ని ఘనంగా చాటుతూ అతడికి ఆశీర్వచనాలు ఇచ్చారు. మత సామరస్యాన్ని చాటుతున్న ముస్లిం సోదరులకు స్వాములు ధన్యవాదాలు తెలిపారు.

## యర్రబల్లె చెరువుకు జలకళ

### - జలహారతి ఇచ్చిన జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** పులివెందుల మండల ప్రజల, రైతుల చిరకాల వాంఛ, మండల జీవనాడి అయిన యర్రబెల్లి చెరువుకు కృష్ణా జలాలు పరవళ్ళు తొక్కుతూ చేరుకున్నాయి. ఈ శుభ తరుణంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి చెరువు వద్దకు చేరుకుని, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా జలహారతి సమర్పించారు. ఈ సందర్భంగా లతా రెడ్డి మాట్లాడుతూ యర్రబల్లె చెరువుకు నీరు రావడం తనకు పట్టరాలేనంత ఆనందాన్ని ఇస్తోందని ఉద్వేగంగా తెలిపారు. 1400 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తూ ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో జారీ చేయడం శుభపరిణామమని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల కష్టాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన నీటిని విడుదల చేయడం హర్షణీయం. యర్ర బల్లే చెరువు నిండుతుంటే ఈ ప్రాంత రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోంది. ఇంతటి గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి, పులివెందుల రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాను," అని లతా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

### బొజ్జాయపల్లి గ్రామంలో

## కోర్ కమిటీ సమావేశం



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** సింహాద్రిపురం మండలం బొజ్జాయపల్లి గ్రామంలో గ్రామ కోర్ కమిటీ కార్య క్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైకాపా పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి విజయమే లక్ష్యంగా కృషి చేయాలని కమిటీల నియా మకంతో కూటమి ప్రభుత్వాన్ని తిప్పి కొట్టేందుకు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో (అబ్జర్వర్లు) సోమల చెన్నకేశవరెడ్డి, లోమడ పవన్ కుమార్ రెడ్డి,(గ్రామ నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, కుడుముల ప్రణయ్ కుమార్ రెడ్డి, పాటకుంట నారాయణ రెడ్డి, కుడుముల ముని రాజా రెడ్డి, వెన్నపూస సురేంద్ర రెడ్డిలిదుంప మల్లికార్జున రెడ్డి పఠాన్ రహీముల్లా, దుంపసుబ్బరాయుడు, ఐటీ విభాగం గోవర్ధన్ రెడ్డి, సోషల్ మీడియా విభాగం బలపనూరు ఖలీల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు టీడీపీలోకి భారీ చేరికలు



**వేంపల్లె - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ పార్టీ లోకి చేరుతున్నట్లు పట్టణంలోని పుల్లయ్య తోట వీధికి చెందిన దేవర్ల చంద్ర శేఖర్ రెడ్డి(దిల్ మాంగే) తెలిపారు. దేవర్ల చంద్ర శేఖర్ రెడ్డితో (దిల్ మాంగ్) పాటు ఆయన ఆధ్వ ర్యంలో వందల కుటుంబాలు పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పాల్గొంటారని తెలిపారు. పార్టీలోకి చేరుతున్న కుటుం బాలకు బీటెక్ రవి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు తెలిపారు. టీడీపీ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షితుల్ని చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని దిల్ మాంగే చెప్పారు.

# ప్రకృతిని పెంచేందుకు మొక్కలను విరివిగా నాటాలి

### - ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్



**వేంపల్లె - సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** ప్రకృతిని పెంచేందుకు ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాల ఆవరణంలో కళాశాల ప్రిన్సి పాల్ రవి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో విద్యా ర్థులతో కలిసి టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, టిడిపి యువనేత ఎస్పి శివకృష్ణారెడ్డి, కళాశాల ఛైర్మెన్ అబ్దుల్ గఫార్ బాషలు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటడం వలన విద్యార్థులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రతీ విద్యార్థి విధిగా మొక్కలు నాటాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. పచ్చదనం పెంపొందించడంలో విద్యార్థులు అందరూ భాగస్వా ములు కావాలని కోరారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు చదువు కొనేందుకు కళాశాల ప్రిన్సిపాల్ రవి సొంత ఖర్చులతో మొక్కలు తెచ్చి నాటిచడం సంతోషకరమని చెప్పారు. కాబట్టి నాటిన ప్రతీ మొక్కను బాధ్యతగా సంరక్షించేందుకు విద్యార్థులు బాధ్యత తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి అధ్యాపకుడిపై కూడ ఉందన్నారు. మనిషి మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని కాబట్టి ప్రకృతి బాగుండాలంటే చెట్లు ఎక్కువగా ఉండాలన్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. పేపరు కోసం విరివిగా చెట్లను వాడుతు న్నారని, కావున పేపరు రీసైకిల్, తిరిగి వినియోగం విధానాన్ని అమలుచేయడం ద్వారా చెట్లన రికివేతను అరికట్టవచ్చని తెలిపారు. పర్యావరణ సమతుల్యం సాధించేందుకు అడవులు, చెట్లు అవసరమని తెలిపారు. చెట్లను ఎక్కువగా పెంచడం ద్వారా, అడవులను పరిరక్షించుకోవడం ద్వారా సకాలంలో వర్షాలు పడతాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవి, టిఎన్ఎస్ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు యాసిన్, టిడిపి నేతలు అబ్దుల్, ఇస్మాయిల్, హరినాథ్ రెడ్డి, భాస్కర్, శివయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### - అధికారులతో బీటెక్ రవి కీలక సమీక్ష





**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** పులివెందుల నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి, పులివెందుల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సంబంధిత అధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజ కవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికా రులతో ఆయన కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో తుంగ భద్ర బ్రాంచ్ కెనాల్ హెచ్.ఎల్.సి ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లి ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి,ఏపీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి,పులివెందుల పట్టణ మాజీ టీడీపీ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, చక్రయాపేట మండల టీడీపీ ఇంచార్జ్ మహే శ్వర రెడ్డి, వేంపల్లె మండల టీడీపీ ఇంచార్జ్ మునిరెడ్డి, వేముల ఇంచార్జ్ బ్రహ్మయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించండి

### - దేవస్థానం ఛైర్మన్ పీవీ రమణ




**వేంపల్లి- సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** వేంపల్లి వృషభా చలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు కేటాయించి తోడ్పాటునందించాలని దేవస్థానం ఛైర్మన్ పాలెగాని వెంకటరమణ అన్నారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్‌తో కలిసి మంగళవారం నాడు తిరుమలలో తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన వృషభాష లేశ్వర స్వామి దేవస్థానం లో తూర్పు, పడమర రాజగోపురాలు ప్రకారంనకు నిధులు కేటా యించాలని కోరగా ఆయన జెఈఓ వీరబ్రహ్మంను కలిసి ఆలయ అభివృద్ధి కి నిధులు కేటాయించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకురాలు విజయలక్ష్మి, వృష బాచలేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ సభ్యులు ఎన్ సునీల్, ఏనుగొండ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మలమీదపల్లి పంచాయతీ

## రెండు పంచాయతీలుగా విభజన



**గాండ్లపెంట - సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** గాండ్లపెంట మండలంలోని మలమీద పల్లి గ్రామపంచాయతీ రెండు వేరువేరు పంచాయ తీలుగా విభజించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సామచేను బయలు పంచాయతీగా ఏర్పడి మలమీదపల్లి స్థానిక సచివాలయంలో ప్రజల సమక్షంలో గ్రామ సభను నిర్వహించి చామచేనుబైలు గ్రామ పంచాయతీకి నలసానివారిపల్లి, పత్రవాండ్లపల్లి గ్రామాలు సామచేనుబైలు గ్రామ పంచాయితీగా ఏర్పాటుకు ప్రజల సమక్షంలో ఎంపీడీవో రామకృష్ణ విభజన జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసుంధర, బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు కేశవరెడ్డి, ఎంపీటీసీ భారతి ,సర్పంచ్ కళావతి, గంగాధర ,ప్రతాపరెడ్డి, హరి ,చలపతి ఏడు మంది వార్డు మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం చేపట్టడమే సీఎం చంద్రబాబు ధ్యేయం

### - ఎమ్మెల్యే కె.ఈ. శ్యామ్ కుమార్





**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ అన్నారు.

బెంగళూరు మంత్రా లయం రహదారికి(గుత్తి ఎర్రగుడి నుండి జొన్నగిరి వరకు) రూ 5 కోట్లతో మరమ్మతు పనులు చేపట్టేందుకు మంగళవారం జి. ఎర్రగుడి గ్రామంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి ఎంత ముఖ్యమో సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఈఈ పద్మనాభ రెడ్డి, డిఈఈ శివ రుద్ర కుమార్, ఏఈ సునీల్ కుమార్, టిడిపి నాయకులు తుగ్గలి నాగేంద్ర, మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి, బీసీ వెంకటస్వామి, చంద్రశేఖర్ యాదవ్, మిద్దె రవి కుమార్, యాదవ్, మిద్దె వెంకటేష్ యాదవ్, అప్పా వేణుగోపాల్, శ్రీనివాసులు గౌడు, తిరుపాల్ నాయుడు, వెంకట్రామ చౌదరి, సోమశేఖర్ గౌడ్, , జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు, కాంట్రాక్టర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భ కోశ వ్యాధి చికిత్సా శిబిరం

**గాండ్లపెంట - సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** మండలంలోని కటారుపల్లి గ్రామంలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ మరియు జిల్లా పశు గణాభివృద్ధి సంఘం మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎడి, ఏవిహెచ్, కదిరి, డాక్టర్ చెన్నకేశవులు నాయక్, విఏఎస్, పారా సిబ్బంది, ఈహెచ్ఏఎస్, జిఎం ఎస్,ఎస్ ఎస్ఎస్, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహణాధికారి డాక్టర్ వెంకటేష్ పశు ఘనాభివృద్ధి సంఘం డాక్టర్ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి సంఘం వారు 20 వేల రూపాయల మందులను తీసుకొని రావడం జరిగింది. డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని అందరూ వినియోగి ంచుకోవాలని ఈ మందులను ఉచితంగా ఉప యోగించుకోవాలని పాడి రైతులను కోరారు. డాక్టర్ చెన్నకేశవులు నాయక్ మాట్లాడుతూ, ఏడాదికి ఒక దూడ పుట్టాలంటే పాడి పసువు ఈనిన 45 నుండి రోజులలోపు ఎద సూది వేయించాలని రైతులకు సూచించారు. అనంతపురం ఈఓ డాక్టర్ జి వెంకటేష్ మాట్లాడుతూ కేవలం పెయ్య దూడలు మాత్రమే పుట్టే వీర్యం అందుబాటులో ఉందని, ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తూ ఉందని, కాబట్టి రైతులందరూ ఉచితంగా దీనిని వినియోగించుకోవాలని సూచించడం జరిగినది. డాక్టర్ జె శ్రీకాంత్ మాట్లాడుతూ ఎదకు రాని పశువులను, ఎన్నిసార్లు ఎదసూది వేసినా కట్టని పశువులను ఈ శిబిరానికి తీసుకొని వచ్చి వైద్యం చేయించు కొనవలసినదిగా రైతులను కోరడం జరిగినది. అనంతరం పశువులకు తగిన మందులు ఉచితంగా సరఫరా చేయడం జరిగినది. ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవడానికి పాడి రైతులు తమ పాడిపశువులను పెద్ద సంఖ్యలో వైద్య శిరానికి తీసుకొని వచ్చి వైద్యం చేయించుకోవడం జరిగింది. పశువులకు గర్భ కోశ పరీక్షలు నిర్వహించి 54 పశువులకు గర్భ కోశ చికిత్సలు చేయడం జరిగింది. పిడుదులు, గోమార్ల తో బాధపడుతున్న పశువులకు ఉచితంగా పిడుదుల మందును స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి వెంకటేష్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి ,డాక్టర్ చెన్నకేశవులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం

- ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు
- భాగవతులకు కళాకారుల పెన్షన్లు ఇవ్వాలి
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**సింహాద్రిపురం– సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని, ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలని, భాగవతులకు ప్రభుత్వం కళాకారుల పెన్షన్ ఇవ్వాలని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. భాగవత భక్త సమాజం దంతలపల్లి శాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం అనంతపురం జిల్లా ,ఎల్లనూరు మండలం, తిమ్మంపల్లి గ్రామంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భాగవత పఠన, శ్రవణ,జ్ఞాన యజ్ఞం జరిగింది. ఈ కార్యక్రమానికి చిన్న సుబ్బయ్య భాగవతులు అధ్యక్షత వహించారు. రాజ్యసభ మాజీ సభ్యులు ,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నా డన్నారు. ఈ పరిస్థితుల్లో ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక సమావేశాలు, ఆధ్యాత్మిక వేత్తలతో సమాలోచనలు ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. రామాయణం, మహాభారతం, మహా భాగవతం ఈ పురాణ ఇతిహాసాలు భార తీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని ,సమాజానికి నిత్య చైతన్య దిక్సూచికలని తులసి రెడ్డి కొనియాడారు. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం. మహాభారతం ధర్మార్థ కామ మోక్షాలను వివరించే ధర్మశాస్త్రం ,నీతిశాస్త్రం .మహాభాగవతం మోక్ష శాస్త్రం అని తులసి రెడ్డి అన్నారు. భాగవతాన్ని సంస్కృతంలో వ్యాసమహర్షి రచించగా సహజ కవి, భక్తకవి అయిన బమ్మెర పోతనామాత్యుడు ఆంధ్రీకరించారన్నారు.

**శ్రీ మహావిష్ణువు దశావతారాల గాథా వర్ణనే మహాభాగవతం**

ఇది ఒక అమృత భాండాగారం. ప్రహ్లాదుడు, ధ్రువుడు, ముచికుందుడు అంబరీషుడు,కుచేలుడు తదితర భాగవతోత్తముల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రం భాగవతం. భాగవతాన్ని భక్తితో పఠించినా, విన్నా మోక్ష ప్రాప్తి కలుగుతుంది. కలియుగ ఆరంభములో గంగా నది తీరాన శ్రీ శ్రీ శుక మహర్షి ఆధ్వర్యంలో పరీక్షిత్తు మహారాజు తొలి భాగవత సప్తాహాన్ని నిర్వహించి మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి అని తులసిరెడ్డి వివరించారు. 1969వ సంవత్సరంలోనే స్వర్గీయ జయరామిరెడ్డి, కులాయప్ప చౌదరి భాగవత సమాజాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అనేకమంది భాగవతులు ప్రతిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో, భాగవత సప్తాహ కార్య క్రమాలలో పాల్గొంటూ ప్రశాంత కిరణాలను సమాజంలో ప్రసరింపజేస్తున్నారన్నారు. వీరిలో చాలామంది ఆర్థికంగా బలహీనులు . కళాకారులకు పెన్షన్లు ఇస్తున్నట్లుగానే ప్రభుత్వం భాగవత కళాకారులకు కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో భాగవత సమాజం మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, అధ్యక్షులు రామకంచిరెడ్డి, ఉపాధ్య క్షులు నరేంద్ర నాయుడు, వెంకట్ నాయుడు, మార్గదర్శి రాఘవరెడ్డి, సుబ్బిరెడ్డి, పెద్దారెడ్డి, బాల పుల్లయ్య, వెంకట్రామిరెడ్డి, సుధాకర్ నాయుడు, రామచంద్రయ్య, అర్చకులు శేషగిరిరావు విష్ణు భాగవతులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్ర నాథరెడ్డి, తిరుపాల్ రెడ్డి, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## చామచెనుబైలు గ్రామంలో పొలం పిలుస్తోంది



**గాండ్లపెంట – సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** మండలంలోని చామ చైనుబైలు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా వాతావరణ బీమా మరియు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద మామిడి ,వరి, వేరుశనగ, టమోట రైతులు ప్రీమియం మీసేవ కేంద్రంలో కట్టుకోవాలని తెలియజేయడమైనది. మామిడి రూ.1800, వేరుశనగ రూ.480, టమోట రూ.1600 వరి రూ.630 ఎకరాకు ప్రీమియం భీమా కట్టుకోవాల్సిందిగా రైతులకు తెలియజేయడమైంది. వేరుశనగలో విత్తన శుద్ధి 1 కేజీ విత్తనానికి 2 ఎంఎల్ ట్యూబోకానజల్, 8 గ్రామం ట్రైకోడర్మా విరిడీ, 2 ఎంఎల్ ఇమిడి క్లోప్రైడ్ వాడాలని తెలియచేయడం జరిగింది. వేరుశనగ పంటలో వచ్చే పురుగులు, తెగుళ్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. జిప్సం రూ.195 రూపాయలు 50కేజీలు బ్యాగు అందుబాటులో ఉంది. కాబట్టి రైతులందరూ కచ్చితంగా ఎకరాకు 04 బస్తాలు రబి వేరుశనగకు జిప్సం వాడాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎంఏఓ షాదాబ్, వీఎస్ఏ మనోహర్, రైతులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ సర్వేకు పురపాలక ప్రజలు సహకరించాలి





**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ సర్వేకు పురపాలక ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ డి.రాముడు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూనిఫైడ్ సర్వే ప్రారంభం కాబోతుందని ఈ సర్వే ద్వారా ప్రజల నుండి సమగ్ర కుటుంబ, ఆర్థిక, సామాజిక, విద్యా మరియు ఉద్యోగ సంబంధ సమాచారం సేకరించే విధముగా ఈ సర్వేను ప్రభుత్వం రూపకల్పన చేశారన్నారు.సుమారు నెల రోజులపాటు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి ఆ కుటుంబంలోని ప్రతి వ్యక్తి యొక్క సమాచారాన్ని సేకరించి వారికి ఈ.కె.వై.సి ద్వారా సర్వే చేయవలసి ఉంటుందని సిబ్బందికి తెలిపారు. ఈ సర్వే ప్రభుత్వం నుంచి అందే పథకాలు మరియు ఇతర ప్రయోజనాల కొరకు ఉపయో గపడునని తెలియజేసారు. కావున పులివెందుల పురపాలక సంఘంలోని ప్రజలందరూ ఈ సర్వే కి సహకరించ వలసిందిగా కోరడమైనదని మునిసిపల్ కమీషనర్ రాముడు కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా మండల యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**తనకల్లు – సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** స్థానిక కదిరి ఎన్జీవో హోమ్‌లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తనకల్లు మండల నూతన కమిటీని జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు అధ్యక్షతన, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. తనకల్లు మండల గౌరవ అధ్యక్షులుగా కే.రాజా రెడ్డి, అధ్యక్షులుగా కొలిమి ఖాజా మోహియోద్దీన్, ఉపా ధ్యక్షులుగా బాలకృష్ణ రెడ్డి,కొలిమి గౌసియా, ప్రధాన కార్యదర్శిగా ఎస్ గణేష్, కోశాధికారిగా బి గంగాధర్ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వి.సంతోష్ కుమార్, పి.మహబూబ్ షరీఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.రామాంజులు నాయక్ కార్యదర్శులుగా అనిల్ నాయక్, హేమలత, నూర్ ఖాన్, అబీద, కుళ్ళాయి నాయక్, సద్దాం హుస్సేన్, శివ శంకర్ రెడ్డి ఎన్నికయ్యారు. యూటీఎఫ్ నూతన కమిటీ తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూనే, విద్యా రంగా పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై నిరంతరం ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఉపాధ్యాయులకు అధికారులకు వారధిగా సమన్వయం చేసుకుంటూ విద్యాశాఖ గౌరవాన్ని పెంచే దిశగా కృషి చేస్తామని తెలియజేశారు. వీరికి నాయకులు సుధాకర్, రవివర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



## శాంతి భద్రతలు, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా పోలీస్ విధులు

**- జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు**





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా పోలీసులు విస్తృత స్థాయిలో రాత్రివేళ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో జిల్లాలోని డాబాలు, లాడ్జీలు తదితర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు, ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు వాటి పరిసర ప్రాంతాల్లో అనుమానితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అలాగే... ఏటిఎం కేంద్రాలు, దేవాలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేస్తూ పోలీసు బందోబస్తును మరింత పటిష్టం చేశారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా జిల్లాలోని అన్ని టోల్ గేట్ల వద్ద వాహనదారులకు అవగాహన కల్పిస్తూ "ఫేష్ వాష్ అండ్ గో" కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అలసటతో డ్రైవింగ్ చేయకుండా కొంత విరామం తీసుకుని ప్రయాణం కొనసాగించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు.జిల్లాలో శాంతి భద్రతలు, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## మాతా శిశు మరణాల సమీక్షా సమావేశం





**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** అనంతపురం వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈ.బి దేవి అధ్యక్షతన మాతా శిశు మరణాల సమీక్షా సమావేశం మంగళవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరిగిన ఆరు శిశు మరణాల పైన సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతూ..హై రిస్క్ కేసుల పై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది తీసుకుంటున్న చర్యల పై ఆరా తీశారు. గర్భిణీ సేవలు ప్రసవానంతర సేవలలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. హై రిస్క్ కేసులకు సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పరీక్షలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా సంబంధిత అధికారులు సమావేశాలు జరపాలని పేర్కొన్నారు. గర్భవతిగా ఉన్న సమయంలో అందాల్సిన సేవలు మరియు ప్రసవానంతర సేవలపై క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ .డా.డేవిడ్ సెల్వ రాజ్, డిఐఓ డా.శశిభూషణ్ రెడ్డి, డిపిఎమ్ఓ డా. శ్రీనివాస్ రెడ్డి, డా.విష్ణుమూర్తి, డా.శ్రీధర్ (పీడియాట్రిషన్) డా. రేణుక(గైనకాలజిస్ట్) పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలు ముమ్మరం....!





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** అనంతపురం జిల్లా డి. హీరేహాళ్ పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పి. జగదీష్ మంగళవారం నాడు వార్షిక తనిఖీ నిర్వ హించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లోని పరి పాలనా వ్యవస్థ, కేసుల నమోదు విధానం, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు.స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసులు, కోర్టు సంబంధిత కేసుల స్థితిగతులు, ఎఫ్ఐఆర్‌లు, కేస్ డైరీలు, జనరల్ డైరీ, స్టేషన్ హౌస్ రికార్డులు, సీజ్ చేసిన వస్తువుల భద్రత వంటి అంశాలను ఎస్పీ, ప్రత్యేకంగా తనిఖీ చేశారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో నమోదు చేసి, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీఅధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ, విధుల నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నేరాల నియంత్రణ, రౌడీ షీటర్లు, అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని... గ్రామస్థాయిలో అసాంఘిక కార్యకలాపాల కట్టడి, గంజాయి అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, బాల్య వివాహాలు నిరోధించడం, మహిళల భద్రతకు సంబంధించి అమలులో ఉన్న చట్టాలు, శక్తి యాప్ ప్రయోజనాలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్ , సి.ఐ వెంకటరమణ, ఎస్సై గురునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ దేవస్థానం గుడి దగ్గర సర్వే చేసి హద్దులు నిర్ణయించండి

**- ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చిన హిందూ ఐక్యవేదిక నాయకులు**



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** పులివెందుల పోలేరమ్మ గుడి దగ్గర సర్వే చేసి హద్దులు నిర్ణయించా లని హిందూ ఐక్యవేదిక అధ్యక్షుడు కొంగనపల్లి మురళి ప్రధాన కార్యదర్శి చదలవాడ శ్రీనివాసులు కన్వీనర్ కోప్పల శ్రీనివాస్ రెడ్డి ఆర్డీవోని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలేరమ్మ గుడి ఎదు రుగా పాతిన కాషాయ జెండా గురించి రెండు రోజుల క్రితం ఆర్డీవో హిందూ ఐక్యవేదిక నాయకులకు నోటీసులు ఇచ్చి వివరణ ఇమ్మన్నారని ఆర్డీవో ని కలిసి వివరణ ఇచ్చామన్నారు. పూర్వం సర్వే నెంబర్ 80బి1బి2లో గల స్థలంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ దేవర జరిపే వారమని అలాగే అమ్మవారి గుడి ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి ఆ స్థలంలో ఉన్న బావిలో నుంచి నీరు తెచ్చేవారమని ప్రస్తుతం ఈ స్థలం ఆక్రమణకు గురైంద న్నారు. ఈ సమస్యకు పరిష్కారం లభిం చాలంటే మసీదు ఉన్నటువంటి ప్రాంతాన్ని మొత్తాన్ని సర్వే చేసి హద్దులను నిర్ణయిం చాలని ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

## 5 వార్డులో అనుబంధ విభాగ కమిటీల సమావేశం

### - జగనన్న పాలనలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు జండా మాను వీధిలో వార్డులో అనుబంధ విభాగాల కోర్ కమిటీ సమావేశాన్ని వార్డు నాయకులు కౌన్సిలర్ ఖాదర్ కడియాల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ ఛైర్మన్లు చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న జగనన్న పాలనలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. వైసీపీ పట్టణ అనుబంధాల కోర్ కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యన్నారు. వైయస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేస్తేనే కూటమి నాయకుల కుట్రలను తిప్పి కొట్టొచ్చు అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను వార్డు లోని ప్రజలకు వివరించాలన్నారు. 2.0 జగనన్న పాలనలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుంద న్నారు, అలాగే పదవులు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు అభిమానులు శ్రేయోభిలాషులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రబీ ప్రణాళికపై ఐదు రోజుల శిక్షణ



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** కడప జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఐజిజిఏఏఆర్ఎల్ వ్యవసాయ కళాశాల నందు రాష్ట్ర స్థాయి అధికారుల ఆదేశాల మేరకు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఎమ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి కొనసాగాలంటే సిబ్బంది అందరు సొంత పొలం లో మోడల్స్ వేస్తూ సిబ్బంది పరిధిలో రైతులకు క్యాడర్ సొంత పొలంలో శిక్షణ ఇస్తూ ప్రకృతి వ్యవసాయం చేయించాలి అలాగే రాష్ట్ర స్థాయి రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు టి.విజయకుమార్ రిటైర్డ్ ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి రసాయన రైతు ఖచ్చితంగా ప్రకృతి వ్యవసాయం చెయ్యాలి. భవిష్యత్తు లో అందరు ఆరోగ్యంగా ఉండాలన్న, పంటల వైవిధ్యత ఎక్కువగా ఉండాలి. ప్రధాన పంట తో పాటు అంతర పంటలు వేసుకోవాలి. రైతుకు ఆదాయంతో పాటు ఆరోగ్యం, భూమి సారవంతం అయి ఖర్చు తగ్గి దిగుబడి వస్తుంది. ప్రతి క్యాడర్ సొంత ఫీల్డ్‌లో ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇతర రైతులకు చూపిస్తూ, చేయించాలి అని వివరించారు. అలాగే ఈ శిక్షణ లో అందరు బాగా నేర్చుకొని, అందరు మార్కెటింగ్ కుడా చేసుకోవాలి అని తెలియజేసారు. ఈ ట్రైనింగ్‌లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ట్రైనర్స్ పాల్గొన్నారు

## ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయండి

### - కేంద్ర మంత్రికి ఎంపీ అవినాష్ రెడ్డి వినతి

**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** ఢిల్లీలో కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రొద్దుటూరుకు నూతనంగా కేంద్రీయ విద్యాలయను అనుమతి మంజూరు చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో దేశంలో 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల స్థాపనకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో కడప జిల్లాలో ప్రొద్దుటూరు అన్ని విభాగాలలో అభివృద్ధి చెందుతూ ఆర్థిక వ్యవహారాలలో రెండవ ముంబైగా పరిగణించబడుతున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాలలో రైల్వే, పోస్టల్, బ్యాంకింగ్ మరియు ఇతర డిఫెన్స్ అకాడమీ లలో అనేకమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కలరని వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ప్రొద్దు టూరులో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని వినతిని అందించారు. ఈ కార్యక్ర మంలో కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డితో పాటు తిరుపతి ఎంపీ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# పార్టీని బలోపేతం చేసేందుకు నడుం బిగిద్దాం

### - జగనన్నని ముఖ్యమంత్రిగా చూద్దాం



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** వైసీపీ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నడుం బిగించి, రాబోవు 2029 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చుకుని వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్య మంత్రిగా చేసేంతవరకు ఒక దీక్షతో పట్టుదలతో పనిచేయాల్సిన అవస రం ఎంతై నా ఉందని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, ము న్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు, పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు గంగాధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన 18 వార్డ్‌లో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనో "హర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హ ల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, పార్నపల్లి కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, రాష్ట్రాలతో పాటు దేశంలో ఎవరూకూడా అన్ని మెడికల్ కళాశాలలో నిర్మించలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అలాంటి మెడికల్ కళాశాల ఫలాలు ప్రజాలకు అందకుండా మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసి రాష్ట్ర ప్రజలను విద్యార్థులను మోస మోసం చేస్తు న్నార న్నారు. 18 . 18 30 కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చక పోవడంతో పాటు రాష్ట్రంలో దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయి అన్నారు. పరామ ర్శించడానికి వెళితే 307 కేసులు బుక్ చేస్తున్నారని, ఇలాంటి రాక్షస పాలన ఎప్పుడూ చూడలేదు అన్నారు. సూపర్ సిక్స్ పేరుతో అప్పులు చేసి ప్రజల కు పథకాలు అందించక వారు సొమ్ము చేసుకుంటున్నారు. అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జెడ్పిటిసి ఎన్నికలలో చేసిన దౌర్జన్యం అందరూ చూశారన్నారు. ఈ రాక్షస పాలన పో వాలంటే ప్రతి ఒక్కరూ నడుం బిగించి కమిటీలుగా ఏర్పడి కలిసి మెలిసుగా వైకాపా పార్టీ బలోపేతానికి కృషి చేయా లన్నారు. ప్రతి కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పని చేయాలనీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండదండగా ఉండ డమే కాకుండా, వారికి ఒక భరోసా కల్పించడం జరుగు తుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ గారూ!

# మహాత్మా గాంధీపై అంత ద్వేషం ఎందుకు?

- ఉపాధి హామీ పథకం పేరు నుండి గాంధీ పేరు తొలగించడం దుర్మార్గం
- ఉపాధి పథకం నూతన మార్గదర్శకాలు రాష్ట్రాలకు పెనుబారం
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** ఉపాధి హామీ పథకం పేరు నుండి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం చాలా అన్యాయం, దుర్మార్గం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లా డుతూ ఇంతవరకు ఈ పథకం పేరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని ఉండేది . 2009 నుండి ఈ పేరుతోనే ఈ పథకం అమలవుతోంది. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 2009లో ఈ పథకానికి ఈ పేరు పెట్టడం జరిగింది. అలాంటి పథకం పేరు నుండి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ అన్న పేరును తొలగించడం సోచనీయం. మోడీ ప్రభుత్వం ఈ పథకం పేరును వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆ జీవక మిషన్ అని పేరు పెట్టింది. మహాత్మా గాంధీ జాతిపిత, ప్రపంచ నాయకుడు. అటువంటి మహాత్ముని పేరును తొలగించాలన్న ఆలోచన మోడీ ప్రభుత్వానికి రావడమే దురదృష్టకరం. ఉపాధి హామీ పథకం నూతన మార్గదర్శకాలు రాష్ట్ర ప్రభుత్వాలకు పెనుబారంగా మారబోతున్నాయి. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వము 90% ,రాష్ట్ర ప్రభుత్వం 10శాతం నిధులు భరిస్తూ ఈ పథకం అమలు అయ్యేది. నూతన మార్గదర్శకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వ 40 శాతం నిధులు భరిస్తాయి. ఇది రాష్ట్రాలకు పెను భారమవుతుంది. ప్రత్యేకించి నూతనంగా ఏర్పాటై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థికంగా పెనుభారమవుతుంది. ఇంత జరుగుతున్నా కూటమి ప్రభుత్వంలో భాగస్వాముగా ఉన్న తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సోచనీయమనితులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పునరాలోచించి మహాత్మా గాంధీ పేరును అలాగే కొనసాగించాలని, గతంలో మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు భరించాలని తులసి రెడ్డి మోడీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి కమిటీలే కీలకం



**సింహాద్రిపురం- సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మార్గదర్శకత్వంలో గ్రామ గ్రామాన కమిటీల ఏర్పాటు వేగం పెంచుకుందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం సింహాద్రిపురం మండలం కాంబల్లి గ్రామంలో గ్రామ కోర్ కమిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్లు సోమల చెన్నకేశవరెడ్డి, లోమడ పవన్ కుమార్, రఘునాథ్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, బి.బాలబ యపు రెడ్డి, వంశీధర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, మల్లారెడ్డి, సురేంద్ర, నిరంజన్ మా బాల భయపు రెడ్డి, ఐటీ విభాగం గోవర్ధన్ రెడ్డి, సోషల్ మీడియా విభాగం బలపనూరు ఖలీల్ లు మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ శక్తిని పెంపొందించడం, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు సులభంగా చేరవేయడం, పార్టీ సిద్ధాంతాలు ప్రతి ఇంటికీ చేరేలా చేయడం కమిటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ కమిటీల ఏర్పాటు ద్వారా వైసీపీ మరోసారి గ్రామాల్లో బలోపేత దిశగా కీలక అడుగులు వేస్తోందని నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సంస్థాగత బలోపేతే లక్ష్యం

### - వై.కొత్తపల్లి గ్రామంలో కోర్ కమిటీ సమావేశం



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** సింహాద్రిపురం మండలం వై.కొత్తపల్లి గ్రామంలో కోర్ కమిటీ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ సంస్థాగత బలోపేత లక్ష్యంగా ముందుకెళ్లాలని గ్రామ కోర్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వైసీపీ గ్రామ కోర్ కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే ఎన్ని కలకు సన్నద్ధమవడం, వివిధ కార్యక్రమాలపై చర్చించడం వంటి అంశాలపై జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో (అబ్జర్వర్లు) హిమకుంట్ల కిషోర్ రెడ్డి, వెన్నుపూస సుదర్శన్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, చవ్వా ఉదయ భాస్కర్ రెడ్డి, వై వి సుబ్బా రెడ్డి, కె. వెంకటనారాయణ రెడ్డి , కె. మహేశ్వర రెడ్డి ,సి బి. భాస్కర్ రెడ్డి, కె.మహబూబ్ బాషా, రంజిత్ కుమార్ రెడ్డి, కెవి. రాఘవ రెడ్డి, బి. మల్లికార్జున రెడ్డి, జి. రంగారెడ్డి, సి వి నరసింహారెడ్డి, సి.సుబ్బిరెడ్డి, ఎల్.చంద్రశేఖర్ రెడ్డి, రఘునాథ రెడ్డి, ల.విశ్వనాథ రెడ్డి, పోరెడ్డి ప్రసాద్ రెడ్డి, పి రామనారాయణ రెడ్డి, నంద్యాలపల్లి విశ్వనాథ రెడ్డి, కొత్తపల్లి షేక్ష వలి, కొత్తపల్లి దాదావలి, అఖిల్ రెడ్డి, ఐటీ విభాగం గోవర్ధన్ రెడ్డి, చంద్రహస్ రెడ్డి, సోషల్ మీడియా విభాగం తిరుమణి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలి

- ప్రతి కేసుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ప్రజలతో పోలీసుల మమేకం ముఖ్యం: జిల్లా ఎస్పీ జగదీష్





**రాయదుర్గం- సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** రాయదుర్గం, డి హిరే హాల్ మండల పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ జగదీష్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పోలీస్ స్టేషన్ లోని పరిపాలన వ్యవస్థ, నమోదైన కేసులు విధానం, దర్యాప్తు పురోగతి రికార్డులు నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో కేసులు సంబంధిత కేసులను ఎఫ్ఐఆర్ లను కేసు డైరీలు జనరల్ డైరీ స్టేషన్ హౌస్ రికార్డు సీజ్ చేసిన వస్తువులు భద్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును కేసు నమోదు చేసి న్యాయబద్ధంగా విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పోలీసులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లలు వృద్ధులకు సంబంధిత కేసులను ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు. పోలీస్ వ్యవస్థ విధుల నిర్వహణ నిబద్ధత క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించి, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసం పొందేలా ప్రతి పోలీస్ పనిచేయాలని సూచించారు. నేరాల నియంత్రణ రౌడీషీటర్లు అనుమానితులపై నిరంతర నిగ కొనసాగించేందుకు అధికారులు పని చేయాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణకు కమ్యూనిటీ పోలీసింగును బలోపేతం చేయాలని, గ్రామస్థాయిలో అసాంఘిక కార్యకలాపాలకు కట్టడి చేసి, గంజాయి అనర్థాలు రోడ్డు ప్రమాదాలు నియంత్రణ సైబర్ నేరాల పట్ల అప్రమత్తత బాల్యవివాహాలు నిరోధించడం మహిళా భద్రతకు సంబంధించిన ప్రతి అంశంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ జగదీష్ పోలీసులకు సూచించారు. స్టేషన్ పరిధిలోని ఎలాంటి చట్టపరమైన చరాలు చేపట్టిన, కఠిన చర్యలో తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు ఎస్పీసీసీ ఆంజనేయ ప్రసాద్ సిఐ వెంకటరమణ ఎస్సై గురునాథ్ రెడ్డి, ఎస్ఐ నబి రసూల్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.





# డిజిటల్ యుగంలో కంటెంట్ రైటింగ్‌కు భారీ అవకాశాలు

- విఎస్‌యూలో 12 రోజుల 'క్రియేటివ్ రైటింగ్' సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు




**నెల్లూరు - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధే లక్ష్యంగా రూపొందించిన 12 రోజుల క్రియేటివ్ రైటింగ్ అండ్ ప్రొఫెషనల్ కంటెంట్ డెవలప్మెంట్ ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సు సోమవారం ఘనంగా ప్రారంభమైంది. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో కంటెంట్ రైటింగ్‌కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కోర్సుల ద్వారా తమలోని సృజనాత్మకతకు పదును పెట్టుకోవాలని సూచించారు. ఈ 12 రోజుల శిక్షణ విద్యార్థుల కెరీర్‌ను బలంగా మలచేందుకు, వృత్తిపరమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత: విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, అకాడమిక్ రైటింగ్, మీడియా కంటెంట్, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లకు అవసరమైన రచనా శైలులను నేర్చుకోవడానికి ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు ఇది చక్కని వేదిక అని అభిప్రాయపడ్డారు.

**'ఏఐ'పై ఆసక్తికర వ్యాఖ్యలు:**

ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసం చేసిన అంతర్జాతీయ కవి, సార్క్ సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ పెరుగు రామకృష్ణ సృజనాత్మకత ప్రాధాన్యతను వివరిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "జ్ఞానం కన్నా సృజనాత్మకత గొప్పదని సోక్రటీస్ ఏనాడో చెప్పారు. కృత్రిమ మేధ చూసి భయపడాల్సిన పనిలేదు, దానితో కలిసి పనిచేయడమే మన భవిష్యత్తు. అమ్మ ప్రేమ, కన్నీళ్లు, ఏకాంతం వంటి మానవ భావోద్వేగాలను యంత్రం ఎప్పటికీ పూర్తిగా ఆవిష్కరించలేదు. అందుకే మానవ సృజన ఎప్పుడూ గొప్పదే."

**కోర్సు విశేషాలు:**

ఇంగ్లీష్ విభాగాధ్యక్షులు తెలిపిన వివరాల ప్రకారం, రాబోయే 12 రోజుల్లో నిపుణులైన అధ్యాపకులచే ఈ క్రింది అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు: క్రియేటివ్ రైటింగ్, కంటెంట్ డెవలప్‌మెంట్, ఎడిటింగ్, బ్లాగ్ రైటింగ్, ప్రొఫెషనల్ రైటింగ్ టూల్స్,. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, కార్యక్రమ కోఆర్డినేటర్‌గా, ఇంగ్లీష్ విభాగం అధిపతి డాక్టర్ శ్యాంసుందర్ భగవాన్ బోధవుల, కోఆర్డినేటర్‌గా డాక్టర్ ఆర్ ప్రభాకర్, డాక్టర్ జె. విజేత, డాక్టర్ పి.చెంచురెడ్డి, భాగ్య జోష్న, పాల్ ఆర్మ్‌స్ట్రాంగ్ అధ్యాపకులు పరిశోధకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబు

- నూతన అధ్యక్షుడికి ముస్లిం మైనార్టీల ఘన సన్మానం





**రాయచోటి - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆంధ్రప్రదేశ్ లోని జిల్లాల వారిగా పార్టీ కొత్త అధ్యక్షులను ప్రకటించేందుకు సిద్ధమైన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే పేర్లను ఖరారు చేసిన అధిష్టానం. అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. చట్టసభలకు ఎన్నిక కాని వారు, నామినేటెడ్ పోస్టులు దక్కని వారు ఈ పదవులకు పోటీ పడ్డారు. అయితే, వీరిలో కొందరిని జిల్లా అధ్యక్షులుగా అధిష్టానం ఎంపిక చేసింది. అందులో భాగంగా అన్న మయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా దివంగత ఎమ్మెల్యే ,ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు కుమారుడు సుగవాసి ప్రసాద్ బాబు పేరు దాదాపు ఖరారు అయిన విషయాన్ని తెలుసుకున్న రాయచోటి పట్టణ ముస్లిం మైనార్టీలు ఇర్షాద్ ఖాన్, సయ్యద్, మహమ్మద్, ఫారుక్,ఖాధార్ బాస్ లతో పాటు టిడిపి శ్రేణులు మంగళవారం స్థానిక గ్రూప్ థియేటర్స్ పక్కన ఉన్న టిడిపి కార్యాలయంలో ప్రసాద్ బాబుకు పూల హారాలతో, శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీలు తమ ప్రియతమ నాయకుడు ప్రసాద్ బాబుకు జిల్లా అధ్యక్ష పదవి ఖరారు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీని వాస్‌లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రసాద్ బాబుకు జిల్లా అధ్యక్ష పదవి లభించి నందుకు పలువురు పట్టణ అన్ని సామాజిక వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# వైసీపీ కార్యకర్తను పరామర్శించిన జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి

**గుత్తి - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** గుత్తి పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద ఉన్న ఇడ్లీ శీనా టిఫిన్ సెంటర్ బండిని సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టిన ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షురాలు,గుంతకల్ వైస్ చైర్మన్ వై. నైరుతి రెడ్డి స్పందించారు.మంగళ వారం ఆమె స్థానిక వైసీపీ నాయకు లతో కలిసి టిఫిన్ సెంటర్ నిర్వాహ కుడు ఇడ్లీ శీనా (శ్రీనివాసులు)ను ప రామర్శించి ఆర్థిక సహాయం అందిం చారు.ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ,జీవనాధారంగా నడు పుకుంటున్న టిఫిన్ సెంటర్‌పై దుండ గుల దాడి జరగడం అత్యంత దుర దృష్టకరమని పేర్కొన్నారు. నష్టపో యిన ఇడ్లీ శీనా కుటుం బానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భ రోసా ఇచ్చారు.ఇడ్లీ శీనా టిఫిన్ సెం టర్ యజమానిని పరామర్శించి ఆర్థి క సహాయం అందించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అవ సరమైన సహకారం అందిస్తామని తె లిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర నా యకులు మల్లయ్య యాదవ్,సీవీ రం గా రెడ్డి,జిల్లా నాయకులు గురు ప్రసా ద్,హరి జిరాక్స్ అధినేత రామసు బ్బారెడ్డి,మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు షఫీ,జీపు రమణ, కౌన్సిలర్లు శివ,వర దరాజులు,మైనార్టీ నాయకుడు కటిక అన్వర్,15వ వార్డు రామాంజి తదిత ర వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్రాన లక్ష్మీనరసింహస్వామి ప్రతేక పూజలు



**తొండూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** తొండూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆర్చకులు స్వామివారికి తులసి దళాలతో అద్భుతంగా అలంకరించారు. మహామంగళహారతి, దీపారాధనలతో అ ప్రాంత ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారి దర్శించుకొని కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాలవ శ్రీనివాసులుకి శుభాకాంక్షలు తెలిపిన మోడీ శ్రీనివాస్ యాదవ్



**గుత్తి - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** గుత్తి మండలం వన్నెదొడ్డి గ్రామా గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మోడీ శ్రీనివాస్ యాదవ్, అనంతపురం జిల్లా మాజీ మంత్రి రాయదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అందరి మనసులలో హృదయాలలో కలుపుకొనే మహానేత అనంతపురం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కాలవ శ్రీనివాసులుకి నా హృదయపూర్వకంగా శు భాకాంక్షలు తెలుపుతూ గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మోడీ శ్రీనివాస్ యాదవ్ వన్నె దొడ్డి మోడే పద్మావతి మాజీ సర్పంచ్ శుభాకాంక్షలు తెలిపారు.

# పిఎంఎఫ్‌బివై, ఆర్‌డబ్ల్యు బిసిఐఎస్ కింద 2,600 కోట్ల క్లెయిమ్‌లు పెండింగ్..?

- లోక్ సభలో ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు - సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్ని ర్మించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం, అమలు స్థితిపై నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్ సభలో పలు విషయాలపై ఆరా తీశారు. జూన్ 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో పిఎంఎఫ్‌బివై, ఆర్ డబ్ల్యుబిసిఐఎస్ కింద దాదాపు రూ. 2,600 కోట్ల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నది నిజమేనా అని వివరాలు కోరారు. నెల్లూరు జిల్లా నుండి రూ. 101 కోట్ల పెండింగ్ క్లెయిమ్‌లతో 35,000 మంది రైతుల దరఖాస్తులు 2022-23 రబీ పంట కాలం నుండి పెండింగ్‌లో ఉన్నాయనేది వాస్తవమేనా అని ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్నాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదట ప్రధాన మంత్రి ఫసల్ యోజనను 2016 ఖరీఫ్ సీజన్ నుండి 2019 ఖరీఫ్ సీజన్ వరకు అమలు చేసిందనీ, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పిఎంఎఫ్‌బివై అమలును నిలిపివేసి, సొంత నిధులతో కూడిన ఉచిత పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాల తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ 2022 సీజన్ నుండి ఇ-క్రాప్ ఆధారంగా పి ఎం ఎఫ్ బి వై లో తిరిగి చేరిందని వివరించారు. 2022-23 రబీ నుండి 2024-25 రబీ కాలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రీమియం సబ్సిడీ వాటా రాకపోవడంతో నెల్లూరు జిల్లా రైతులతో సహా క్లెయిమ్‌లలో కొంత భాగం చెల్లించాల్సి ఉందని, అయితే, కేంద్ర ప్రభుత్వనికి సంబంధించిన ప్రీమియం సబ్సిడీ వాటా విడుదల చేయబడిందన్నారు. క్లెయిమ్‌లు గత సీజన్లలో రాష్ట్ర అర్హత కలిగిన రైతులకు కూడా విడుదల చేశామని వివరించారు.

# జల్జీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటకీ కులాయి

**- ఐఏఎస్ స్పెషల్ ఆఫీసర్ హరినారాయణ**



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 16 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు శుద్ధమైన నీటిని అందించేందుకు జల్ జీవన్ పథకం ప్రవేశపెట్టారని ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి ప్రభుత్వం మంచినీరు అందిస్తుందని ఐఏఎస్ స్పెషల్ ఆఫీసర్ హరినారాయణ పేర్కొన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం మండలంలోని దిన్నెపాడు పర్వతరెడ్డి గారి పల్లి, దప్పేపల్లి లక్కిరెడ్డిపల్లె గ్రామాలలోని సమస్యలపై ఆరాధిశారు. ఈ సందర్భంగా దిన్నెపాడు గ్రామంలోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. పొడి చెత్త తడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని దీంతో గ్రామం శుభ్రతతో ఉంటుందని అంతేకాకుండా ఆర్థికంగా గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. పరిశుభ్రత పాటిస్తేనే గ్రామాలు రాష్ట్రాలు దేశాలు బాగుంటాయని ఆయన అన్నారు. జల్ జీవన్ పథకం కింద వెలిగల్లు ప్రాజెక్టు నుంచి ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్ ఇచ్చి శుద్ధి చేసిన నీటిని అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనలు చేపట్టారని ఆయన తెలియజేశారు. దప్పేపల్లి గ్రామంలో మామిడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి ఉత్పత్తులు దిగుబడులు గురించి రైతులతో మాట్లాడారు సకాలంలో వర్షాలు లేక మామిడి పంట సక్రమంగా చేతికి రాక ఇబ్బందులు పడుతు



న్నామని మామిడి రైతులు ఐఏఎస్ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మామిడి రైతులకు సబ్సిడీ ఎరువులు మందులు ప్రభుత్వం అందించాలని వారు కోరారు. స్పందించిన ఐఏఎస్ అధికారి చెట్లు కత్తిరింపులు, పరికరాలు ఎరువులు మందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే ఈ ప్రాంతంలో పండించిన మామిడి పండ్లు ఢిల్లీ చెన్నై మహారాష్ట్ర ప్రాంతాలకు తరలిస్తున్నామని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుభాషిని ఎంపీడీవో రెడ్డయ్య తాసిల్దార్ క్రాంతి కుమార్ , మండల ఉద్యానవన శాఖ సింధూరి ఆర్డబ్ల్యూఎఫ్ డి ఈ విద్య ఆర్డబ్ల్యూఎస్ జేఈ కిషోర్ డిప్యూటీ ఎంపీడీవో ఉషారాణి,ఎంఈఓ చక్రే నాయక్ వెంకటసుబ్బయ్య, నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి ,ఆర్ఐ రాజేష్, అన్ని శాఖల అధికారులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# మలేరియా రిజిస్టర్‌లు పంపిణీ

**- జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్**



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** పులివెందుల డివిజన్ పరిధిలోని రెండు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ ద్వారా పులివెందుల డివిజన్ ల్యాబ్ టెక్నీషియన్లకు మలేరియాకు సంబంధించిన ఎంఎఫ్ -8 పుస్త కములు సరఫరా చేయడమైనది ఈ కార్యక్రమములో డాక్టర్: ఖాజా మోనిద్దీన్ మాట్లాడుతూ... ప్రతి ఆరోగ్య కార్యకర్త ప్రతిరోజు ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించాలని ఎక్కడైనా జ్వరాలు ఉన్నట్లయితే సంబంధిత పి.హెచ్.సి వైద్యాధికారిక, సూపర్వైజర్ కు తెలియజేయాలని, ప్రతి ఆరోగ్య కార్యకర్త తప్పని సరిగా ప్రతి బుధవారం, ప్రతి శనివారము ల్యాబ్‌కు రక్తపూతలు అందజే యాలని డాక్టర్: ఖాజాముద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, గంగ శేఖర్ ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

**- విజిబుల్ పోలీసింగ్ ద్వారా అసాంఘిక చర్యలపై అవగాహన కార్యక్రమాలు**

**- పులివెందుల డిఎస్పి మురళి నాయక్**



**పులివెందుల –సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** పులివెందుల నియోజకవర్గంలోని ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ ద్వారా సాంఘిక చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడతామని వాటిలో భాగంగా అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యల, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన , తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తామని. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేశారు, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు, విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు ప్రజల మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తూ. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఉపాధ్యాయులకు డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీలు





**పులివెందుల –సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** పులివెందుల లోని జేఎన్టీయూ కళాశాల నందు పులివెందుల, లింగాల, వేముల తొండూరు, చక్రాయపేట , వేంపల్లి, వివిఎన్‌పల్లి మండలాల ఉపాధ్యాయు లకు క్రికెట్ పోటీలు రెండవ రోజు మంగళవారం హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీల్లో తొండూరు మండల జట్టుపై వేంపల్లి మండలజట్టు విజయం సాధించారు. లింగాల టీం పై చక్రాయపేట టీం విజయం సాధించడం జరిగింది. మంగళవారం ఫైనల్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలు చాలా హోరాహోరీగా , రసవత్తరంగా ఎంతో ఆసక్తికరంగా జరిగాయి. ఈ పోటీలలో ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ పోటీలు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించడం జరిగింది. ఈ డివిజనల్ స్థాయిలో విజయం సాధించిన జట్టు జిల్లా స్థాయిలో పోటీల్లో పాల్గొనడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎంఈఓలు వెంకట్రాంరెడ్డి, స్టాలిన్,ఖాదర్ భాష, విశ్వనాథ్, గురు ప్రసాద్ ఫిజికల్ డైరెక్టర్లు విక్టర్,ప్రభాకర్ రెడ్డి, జేసుదాస్, మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీల ఏర్పాటు

**వేముల –సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** వేముల మండలం చింతల జూటూరు గ్రామ పంచాయతీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీల నియామకం ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పిటిసి కోగటం భయపు రెడ్డి, వేముల ఎంపిపి చల్ల గంగాదేవి వెంకటనారాయణ, మాజీ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ మరక శివ కృష్ణా రెడ్డి యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులరెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి సూచనల మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికురుల పని చేయాలని గ్రామాలలో నూతన కమిటీ నియామకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సుబ్బిరెడ్డి, ఎద్దుల మల్లికార్జున్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, చలమారెడ్డి, లక్ష్మిరెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు రెడ్డి, వజ్ర రవీంద్రారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,మధు మోహన్ రెడ్డి,ఐటీ విభాగం సుభాష్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**- సీఐ టి. నరసింహులు**





**వేంపల్లె – సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సీఐ నరసింహులు తెలిపారు. కడప జిల్లా ఎస్పీ, పులివెందుల డిఎస్పి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక పోలీస్ సిబ్బంది హెల్మెట్‌లు ధరించి పోలీస్ స్టేషన్ వద్ద నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. వాహన దారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు నివారించ వచ్చని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల జరగరాని ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్లు ప్రాణాలు కాపాడుతాయని తెలిపారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్.ఈ. బి.దేవి**



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 16:** ఈ నెల డిసెంబర్ 21 /2025 ఆదివారం నాడు జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ తో పాటు అన్ని అనుబంధ శాఖలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు అనుగుణంగా అన్ని వైద్య ఆరోగ్యశాఖ అనుబంధ శాఖలను సమన్వయం చేసుకొని పల్స్ పోలియో కార్యక్రమం ను విజయవంతం చేస్తా మని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం కోసం అందుకు సంబంధించినటువంటి వాల్ పోస్టర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఐదు సంవత్సరాల వయస్సు లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు ఇవ్వడం జరుగుతుందని , ప్రస్తుతం భారతదేశము పోలియో రహిత దేశంగా ప్రకటించబడినప్పటికీ కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉన్నందువల్ల తిరిగి మన దేశంలో పోలియో కేసులు మనదేశంలో రావచ్చని ముందు జాగ్రత్తగా పోలియో చుక్కలు ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ తగిన మోతాదులో ప్రతిసారి పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోలియోపై విజయం సాధించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శేష భూషణ్ రెడ్డి, జిల్లా లెప్రసీ,టీబి, ఎయిడ్స్ అధికారి డాక్టర్ జయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి ఓబులు,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ విష్ణు మూర్తి మొదలగు వారు పాల్గొన్నారు.

# వైసీపీ బలోపేతమే చేయడమే మన కర్తవ్యం

**పులివెందుల – సూర్య వాస్తవం డిసెంబర్ 16:** పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన 29వ వార్డ్‌లో వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి , ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, ఓ రసూల్‌ల వార్డు ప్రజల ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ వార్డ్ కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కమిటీలే పార్టీకి పట్టుకొమ్మలని, కూటమి ప్రభుత్వం కుట్రలను తిప్పికొడదామని, వైకాపా పార్టీ బలోపేతమే చేయడమే మన కర్తవ్యమని, జగనన్న జగనన్న పాలనలో ప్రతి కార్యకర్తకు న్యాయంజరుగుతుందన్నారు. వైసిపిపట్టణఅనుబంధాల కోర్ కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యన్నారు. వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను వార్డులోని ప్రజలకు వివరించాలన్నారు. 2.0 జగనన్న పాలనలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )